The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

సుల్తాను బజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ ౬-౦-౦
అర్థ „ „ ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. MONDAY 10-12-1934

103494

ప్రాత పత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా. శ. ౧౮౫౬ శ్రీభావనామ సం॥ మార్గశిర శు॥ ౪ సోమవారము ౬-౩-౧౩౪౪ ఫ. { సం

నిజాంరాష్ట్ర

తృతీయాంధ్ర మహాసభ, ఖమ్మంమెట్టు

౯, ౧౦, ౧౧ బహమను ౧౩౪౪ ఫ.

భావసం॥ మార్గశిర శు॥ ౭, ౮, ౯ గురు, శుక్ర, శని వారములు

అధ్యక్షుడు:- శ్రీయుత పులిజాల వెంకట రంగారావుగారు హైకోర్టువకీలు (నల్లగొండ)

మహిళా సభాధ్యక్షురాలు:- శ్రీమతి సీతాకుమారిగారు, (హైదరాబాదు)

ఆంధ్ర సోదర సోదరీమణులు తప్పక రాగలందులకు ప్రార్థితులు.

అయితరాజు జీడికంటి రామరావు ఆహ్వాన సంఘాధ్యక్షుడు	ఊటుకూరు- వెంకటరామారావు ఆహ్వానసంఘ కార్యదర్శి

ఏమి ఆశ్చర్య...

ఇంగ్లీషుభాష నూతనమైన పద్ధతి గా నేర్పబడును. రెండుమాసములలో ధలను తప్పులులేక వ్రాయునును. రెం డుమాసములలోపల ఇంగ్లీషుచక్కగా మాట్ల వ్రాయుటకును, చదువుటకును ... నేర్చుకొనువారికి తెలుగు వ్రాయను,చద గావచ్చియుండవలెను. తొమ్మిదేసంవ గలిగినబాలురు బాలికలుకూడ నేర్చు ప్రొఫెసర్లు, వకీళ్లు, మ్యాజిస్ట్రేట్లు మొ యోగ్యతాపత్రికలు యిచ్చియున్నారు విషయములకు క్రిందివారితో మాట్లా లేదా వారికి వ్రాయవచ్చును:—

ఎం. ఏ. ద్రా...
నెం. ౬౫౦ ఇల్లు, ఇమా...
సికింద్రాబాదు ...

మాఫీలు అవసరము

చిట్యాల గ్రామము (తా॥ నల్లగొండ) రైతుల స్థితి

ఈసంవత్సరము నాగార్జునసాగరు రైతులందరికి కరుణామయముగా [illegible] కొనిఇంతవరకు మాఫీవిషయమేమియు ప్రభుత్వముచే తెలుపబడలేదు.

ఈసంవత్సరము మాకష్టనిష్ఠురములు గోలకొండ పత్రిక ద్వారా "చిట్యాల రైతులమొర" యను శీర్షికక్రింద రెండు వ్యాసములు విజ్ఞాపనద్వారా అంపుకొంటిమి. కాని ఎవరు గోడమాలగనే పరిణమించినదిఇప్పుడు చేయునదేమి? ఈ మొదప్ప ఇంకేవ్యవధిక [illegible].

పోయిన రెండుమూడు సంవత్సరములకన్న ఈసంవత్సరము పంటలుమిక్కిలి లఘుసంఖ్యలో వేసంరెను. కాని ఈ క్రమమే మాఫీలు లేకపోవుటచే రైతులుగ్రక్కుచున్నారు. [illegible] ముందుకేయుపనులకుసహాయము [illegible] గ్రామములోను తాలూకాయొక్క మరియు అన్ని గ్రామములలోను నెలవరకు మదప్ప వరదలు ప్రవహించు జడివానకురియుట లేదు.

ఈసంవత్సరము [illegible] అదనువిధమున [illegible] తగ్గిపోయిన [illegible] అర్పించినట్లు [illegible].

ఇక మాకుప్రధానముగాగల వరిపంట. వర్షములేక మునులుతగులు తగ్గుటచే [illegible] పండినది. ఈ [illegible] ఎద్దులు మోటలు [illegible] పండినగింజలు అప్పులక్రింద సాహుకారులకుపో [illegible] ఇచ్చట అధికారి [illegible].

అముదపుచేలు చిన్నతనమునచూచుటకు చాలసొగసుగా [illegible] కొనరైతులు ఉత్సాహముతోకష్టపడి చేలకుకాటుకలు మొదలగువాటినితొలి గడ్డిమొక్క లేకుండ [illegible] కానిలాభమేమి? వర్షములేకుండుటచే చేలు [illegible] అంతటితో [illegible] నిలచిఎండిపోవుచు [illegible] మాత్రము [illegible] ధాన్యమును [illegible] రుసుములు చెల్లించుటెట్లో తోచదు. [illegible] గ్రామములో తాత్కాలికపరిపాలనములు మోట [illegible] దినములలొక్కమడి తడిపి యున్నట [illegible] బావులలోనిది పూర్తిగా అయిపోవుచున్నది [illegible] బావులు త్రవ్వట [illegible] పండినపంట బావులత్రవ్వుటకే సరిపోవును [illegible] ఒక్కఎకరము [illegible] బహుకష్టముగా యున్నట్లున్నది [illegible] బావులవిషయము గలిగియుండగా వీటిక్రింది [illegible] తరీభారానిర్ణయించుట న్యాయముగా దోచదు. [illegible] నల్లగొండజిల్లాకు విజయముచేసినప్పుడు రైతులుదీని [illegible] కాని ఇంతవరకు వర్యవసాన మేమి [illegible] కాని. మహాప్రభుత్వమువారు త్వరలోనే [illegible] ఈభారము తగ్గించుటకు [illegible] ప్రార్థించుచున్నాము.

[illegible] కార్తీకమాసములలో అంతటను [illegible] కాని ఈసంవత్సరము ఈనెలలలో [illegible] పడి సహాయమునకిపోవు [illegible] రెండుసంవత్సరములనుండి వర్షములేనందున [illegible] ఇక వేసవికాలము గతియేమి?

ఈసంవత్సరము మాయూరికి [illegible] గ్రామపటేలు [illegible] రైతులు [illegible] ఇరువది [illegible] మాసములలో [illegible] కాలము [illegible].

[illegible] రైతుల [illegible] సంపత్తులనుబట్టి [illegible] ప్రభుత్వము [illegible] దర్శించుకాలములో [illegible] పరామర్శించి దయాపరులగు [illegible] మాఫీ చేయవలెను. ఇప్పుడున్నదో ధాన్యములకు ధరలుతగ్గియుండెను. సకాలములో వర్షములులేవయ్యె. మతిభూసారము అంతకంతకు తగ్గుచున్నది. [illegible] పెంచిన ఎక్కువపన్ను లిసికిని ఉద్యోగులతీరము తగ్గించరాదా? రైతుస్థితి చెడినతర్వాత వారికతమ ఉద్యోగములు నిలువనెట్లు? కావున ప్రభుత్వోద్యోగులందరు ఎల్లప్పుడు రైతుల మేలు కై పాటుబడుచు వారిని కష్టములనుండి కాపాడింపవలెనని ప్రార్థన ఇదియేవారి ముఖ్యమైనధర్మము.

ఇట్లు విన్నవించు
ఒక చిట్యాల రైతు

కౌలిపాక
(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

అబి వరిపైరుకోతలు ముగిసినవి. ఫలితము సగము రావచ్చును. కంచెలలో ఇంకొక నెలవరకు పశువులకు మేతదొరుకవచ్చును. ఈసంవత్సరము చొప్పలేనందున వేసంగిలో పశువులకు మేత యెట్లో పరమాత్మునికే తెలియును. అముదపుచేలింతవరకు బాగున్నవి ఒకసారి వర్షముకురిసినచో పంటచేతికివచ్చును ఈపురములోను చుట్టుపట్లను స్ఫోటకము వ్యాపించుచున్నది. చలిజ్వరములు వచ్చుచున్నవి.

శ్రీరాణీగారు

మహారాజా బహద్దరు రాణీగారుజేడికల్లు నుండి యీక్షేత్రమునందలి ప్రసిద్ధదేవాలయముల సందర్శించుటకై వచ్చిరి. కాశీబుగ్గలో స్నానమాడి శ్రీసోమేశ్వరాలయములో పూజలు సలిపిరి. బ్రాహ్మణులకును, జంగములకును, భూరిదక్షిణలొసగి అరాత్రియే భువనగిరికి విచ్చేసిరి.

తాలుక్దారుసా॥

ఈపురముయొక్క తాలుకుదారుసా॥ భోగమువాండ్లపై కాయతువిచారణకైయీనెల ౨౮వ తేదివచ్చి పోలీసు అమీనుసా॥ మున్నగువారి సాక్ష్యము గైకొనిరి. భోగమువాండ్లు అమీనుసాహెబు అన్యాయముచేయుచున్నాడని దరఖాస్తు పెట్టుకొనియుండిరి. తాలుక్దారుసా॥ తెల్లవారి హైదరాబాదుకు వెడలిరి.

భూమిశిస్తు

ఈతాలూకాయొక్క పునాస భూమిశిస్తు వసూలైనది. అబికిస్తు మూడువారముల పిమ్మట వసూలుచేయుదురు? ఇంతవరకు ఖాల్సాలో యె [illegible] మాఫీయివ్వనందున జాగీరులోకూడ యేమిమాఫీయివ్వలేదు.

సాంకేతిక పాఠశాల

ఇచ్చట ఇస్లామియాసంఘమువారు తమ బాలురకై కొన్ని సంవత్సరములనుండి మసీదులో పాఠశాల నెలకొల్పియున్నారు. ఇందు మతవిద్య యేకాక వడ్రంగము మున్నగుచేతిపనులు నేర్పబడును. గతసంవత్సరము మాజాగీర్దారుగారి పాఠశాలకు సహాయముజేయుటకై కోరగ వారు నెలకు పదిరూపాయలు మంజూరుచేసిరి. అన్నిజాతుల బాలురకు వృత్తివిద్య నేర్పవలయునని సూచించిరి. కాని అట్లు జరుగుటలేదు. ఒక ముసల్మానుబాలురకే నేర్పుచున్నారు. ఇందువలన హిందువులు అసమ్మతి కలిగియున్నారు. కనుక స్థానికాధికారులు శ్రద్ధవహించవలసియున్నది.

అంటువ్యాధుల వారనివేదిక

హైదరాబాదునగరము, చుట్టుప్రక్కలు

ప్లేగు

౧ డిసెంబరు ౧౯౩౫ శనివారముతో అంతమగువారములో [illegible] అవధిలోని ముగ్గురికి ప్లేగుతగిలెను. ముగ్గురు ప్లేగుచే చచ్చిరి. ఇతరపట్టణములనుండి [illegible] చికిత్సకై [illegible] ప్రవేశమును పొందిరి.

ప్లేగుతగిలినయొకరి [illegible] నుండి తీసివేయబడెను. [illegible] ఇంటిలోను [illegible] శుద్ధిచేయబడి గంధకము [illegible] చేయబడెను. అందుకు [illegible] ఫలితములు కనబడెను.

ఎలుకలవేటయు, బోనులుపెట్టియు యెలుకలను పట్టుట జరుగుచున్నది. [illegible] గంధక [illegible] పెట్టి [illegible] చేయబడుచున్నది.

మెదడు వెన్నెముకజ్వరము

[illegible] మెదడు వెన్నెముకజ్వరము ఒకరికి తగిలెను.

యీరోగి హైదరాబాదునగరములో [illegible] నుండి ప్రవేశము చేసికొనబడెను.

స్ఫోటకము, కలరా

యీవారములో ఎవరికిగాని స్ఫోటకమైనను కలరాగాని తగులలేదు.

మొత్తముమీద జనారోగ్యము బాగుండెను.

పద్మినీబాయి

ఖమ్మముమెట్టు ఆంధ్రసభలకువచ్చుచున్నది.

నిజాము రాష్ట్రి కవివంశసంభవులును దేశహితైకదీక్షాపరులును ఖమ్మముమెట్టు ఆంధ్రసభల కార్యనిర్వాహకులలో ముఖ్యులును సుప్రసిద్ధులునగు శ్రీ [illegible] వెంకట నరసింహారావుగారిరచన రాణా ప్రతాపసింగు పద్మినీబాయి పరిణయము [illegible] నిజాం రాష్ట్రీయుని కవితాచమత్కృతికి నాదర్శకము

స్త్రీశిశుపుత్రులెల్లరు చదువదగినది చదివి యానందింపుడు. వెలస్వల్పము ౧-౦-౦ ఖమ్మంమెట్టు ఆంధ్రసభల కేతెంచువారెల్లరు [illegible] పద్మినీబాయి కొనదగినది [illegible] పంపన్నమున్న [illegible] నమాడదగినది.

పురపాలకసంఘమున ప్రతినిధి

పత్థరుఘాటుపక్షమున పురపాలకసంఘమున సభాసదుడుగా శ్రీరాజాబహద్దరు వేంకటరామారెడ్డి, ఓ. బి. ఇ. గారు ఎన్నుకొనబడినారని పరిపాలనశాఖాధ్యక్షుడు ప్రకటించెను.

తాలీమాతునాజీము

వరంగల్లునుండి [illegible] తిరిగివచ్చిరి.

సికింద్రాబాదులో ప్లేగు

ఇచ్చట ప్లేగువ్యాధి హెచ్చుగానున్నందున సాయంత్రము సికింద్రాబాదు టప్పాఖానానుండి ౮ గంటలకు బట్వాడా అగుచుండిన టప్పా ప్లేగునయమగువరకు ఆపివేయబడినది.

(శేష పేజీ ౧ నుండి)

పాఠశాల దినదినాభివృద్ధినందుచు యిప్పుడు కళాశాలగా మారి, నిజామాంధ్ర దేశమునకంత కును నేకైకసంస్థయై నిజామాంధ్ర నారీలోకము నకు భాగ్యరేఖయన బరగుచున్నది. యిట్టిసంస్థ యొక్క యభివృద్ధియంతయు కేవలము దేశీయుల యౌదార్యముపైననే యాధారపడియున్నది గనుక అందరును పరిపిగ ద్రవ్యసహాయమును జేయుటకు యీ మహాసభవారు ప్రార్థించుచున్నారు.

౭. మనస్త్రీలకు శాసనబద్ధమగునట్టి హక్కులేని యు లేనందున వారికి బుట్టింటిలోను, అత్తింటి లోను స్థిరచరాస్తులలో భాగముదొఱకక ఆర్థిక స్వాతంత్ర్యరహితలై యిహపరములకు దూరుల గుచున్నారు గావున స్త్రీవారసత్వపు హక్కులను గురించి ప్రభుత్వమువారు శాసనముచేయవలెనని యీ మహాసభవారు ప్రార్థించుచున్నారు.

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

౧౩౪౭ రంజాను సెలవులకు కన్సెషను రేట టిక్కెట్లు

౧౩౪౭ జనవరి ౧ వ తేదీ మంగళవారము మొదలుకొని ౧౩౪౭ జనవరి ౧౧ వ తేదీవరకు రెండురోజులనుచేర్చి, యీరైల్వేపై యీ హద్దులకులోపల యే స్టేషనుకుగాని మొదటి, రెండవ, మూడవతరగతుల తగ్గింపుఛార్జీ రిటర్న్ టిక్కెట్లు యీక్రింద వేయబడిన ఛార్జీలకు ఇవ్వబడును:—

మొదటి, రెండవతరగతులు:—ఒకప్రయాణమునకు అగుఛార్జియు, అందు మూడవవంతున్నుకలిసి.

రెండవతరగతి అన్ని బండ్లలో.—ఒక ప్రయాణమునకు అగుఛార్జియు, లోముప్పాతిక భాగము కలిసి.

అధమపక్షము యీక్రిందియంత ఛార్జి మైనను ఉండవలెను:—

	రూ అ పై
మొదటితరగతి	౧౬-౧౩-౦
రెండవతరగతి	౮-౭-౦
మూడవతరగతి	౩-౩-౦

౩ యేండ్లకుపైనను, ౧౨ యేండ్లకులోపల నుండువారికి పైతగ్గింపు ఛార్జీలలో సగము మేవసూలు చేయబడును.


ఈటిక్కెట్లుకొనువారు తిరిగియింటికిచేరు టకును ౧౩౪౭ జనవరి ౧౭ వ తేదీ అర్ధరాత్రి గాపూర్తి చేయవలెను.

ఈతగ్గింపునకు సంబంధించిన యితరవివరములు నైజాంరైల్వే టైంటేబిల్ అంమ్ గైడు నం. (౧-౯౮ సం॥ను) పేజి ౭౨, పేరా ౧౫ చూడుడు.

సికింద్రాబాదు, తే ౭-౧౨-౧౯౨౮ } (ఆజ్ఞచేత) చీఫ్ కమర్షియల్

గోలకొండ పత్రిక

భావనామ సం॥ మార్గశిర శు॥ ౪



సోమవారము


తృతీయాంధ్రమహాసభ

ఇకవచ్చు గురువారమునాడే తృతీయాంధ్రమహాసభ ఖమ్మములో సమావేశమై ౯,౧౦,౧౧ తారీఖులలో జరుగగలదు. ఇందు ...త్యాంగీకారము యీయబడినట్లు ప్రభు...హాస్పెక్రెటరీనుండి వరంగల్లు జిల్లాఅవ్వాలు ...ద్దారుగారికి పోయినది.

...కేసమయమున నిజామాంధ్రులను కొద్దిగ ...పరిచుచున్న సమస్యవల్ల ముఖ్యకర్తవ్యము ...గము కాజాలదనియు, అట్టిదిశటస్థించుట ...ద్దేశ్యమే కాదనియు ఆహ్వానసంఘ సభ్యు...గౌరవసు శ్రీయుత వేముగంటి కృష్ణరావు ...కటపయు వెలువడుట సంతోషకరము. ...లక్షైనను, సంస్కారవాదులకైనను ...ద్దేశ్య మొకటియేయనియు, భేదము వేగ...యుచెప్పి శ్రీయుత కృష్ణారావుగారు ...లనకు ఆధారమును తీసివేసినారు. ఇకమన ...పవలసిన యాటంకము లేదనియే ...ము.

ఈయాంధ్రమహాసభ మనకు యెంత మో...నకు దొరకక దొరకక లభించినది. అట్టి ...రాష్ట్రీయాంధ్ర సోదరులు అవివేకముతో ...ములు గల్పించినచో తుదకు ఆత్మవినాశ...ముతోనదీసిన వారగుదురు. కావున సనా...సంస్కార ప్రియులును భిన్నాభిప్రాయ...భేదము మహాసభజరుగుటకు యెట్టిఆటంకమైన నుండదనియే నమ్మియుండవచ్చును. ...లెవ్వరు సభఆగుటకు కోరుటలేదు. ...ంతనలలో యెవరోకొందరు అజ్ఞానావేశ...దాలికి పాల్పడుచున్నారు. కాబట్టి అట్టి...నికి మేము హెచ్చరించునదేమనగా సభ ...డదని అనుకొనుటకుముందు ఆవేశము ...ంతముగా రెండుమూడు పర్యాయములు ...ంగ యెవరికినష్టమో ఆలోచింతురు

...ంధ్రమహాసభ వ్యక్తీర్మానములతో ఆగ...కంచె యెక్కువ చురుకుపనితో నిజా...నాందాని వ్యక్తిస్వభావముగల ఒక్క...క చేయుచు గ్రంథాలయ కార్యక్రమము ...ంచు ఏర్పాట్లను చేయవలసిన కాలము ...మహాసభకు సర్వవిధములదిగ్విజయము ...న్నాము.



మలేరియా మాసిక నివేదిక

అజూరు ౧౩౪౪ ఫ.

పైన చెప్పబడిన మాసములో హైదరాబాదు నగరము నందు మలేరియాకై చికిత్సపొందినవారి సంఖ్యా చాలా తగ్గను. అందుకు యీ కిందిఅంకెలే నిదర్శనము

౧౩౪౪ మెంౘెంౘౘరకు

	వామాసాలెక్క	౧౩౪౪ ఫలెక్క
ఉస్మానియా ఆస్పత్రి	౩౧౦౦	౪౧౫
విక్టోరియాజనానాఆస్పత్రి...	౪౧౪	౭౯౩
దూద్బావులి డిస్పెన్సరీ......	౧౫౫౫	౪౬౭
కామాటిపుర డిస్పెన్సరీ...	౧౦౧౭	౩౫౩౯
యాకత్పుర డిస్పెన్సరీ...	౯౫౩	౬౦౫

ప్రజలింకను యెక్కువ తోడ్పడుచో మలేరియావింకను తగ్గించవచ్చును.

మలేరియా అధికారులు ౨౧౦౭ యిండ్లలోనని రా...యకుండుట విచారకరము. ఇట్టి యిండ్లు ముఖ్యముగా కామాటిపుర, అ...దరూన్ దూద్బావులి, కోకర్వాడీ, మొదలగుచోట్లలో నున్నవి

౫౦ బావులు మరల ఉపయోగింపకుండునట్లు సిమెంటు కాంక్రీటుతో శాశ్వతముగా పూడ్చి వేయబడెను.

నగరములో బావులు హ్యారిస్ గ్రేను పాడితో. ౬౪౫౩ మార్లును, అయిలతో ౧౪౪౭ మార్లును శుద్ధిచేయబడెను ఏటితోట్లు ౧౧౯౫ మార్లును, మడుగులు ౧౪౫౨ మార్లును, ముదురుకాల్వలు ౨౪౩౭ మార్లును శుద్ధిచేయబడెను ఆజూరులో ౯౧౪౦ కుండలు బొచ్చెలు పగులగొట్టబడెను

మూసినదిలో మలేరియాదోమల లేకుండెను. హావీను సాగరు, మూసినది, యితర చెరువులు సక్రమముగా శుద్ధి చేయబడుచుండెను.

—ప్రభుత్వ ప్రకటనశాఖనుండి

స్వీకారము

కృష్ణపటము

మహబూబియా బుక్ బైండింగ్ ఫ్యాక్టరీగౌలీగూడ హైదరాబాదు దక్కన్

ఈకార్యాలయములో బుక్కు బైండింగు ఖాతాపుస్తకముల బైండు, పాతపుస్తకములను క్రొత్తచేయుపద్ధతి, నోటుబుక్కులు, పటముల ఫ్రేములు మున్నగునవి చాల నూతనపద్ధతిపై సరసమైనధరల కొరకు కోరువారు చేసియియ్యబడునని కార్యాలయమువారు తెలుపుచున్నారు

ప్రకృతము మాపత్రికకు శ్రీకృష్ణుని పటమును కాలికోతో చేయబడిన ఫ్రేములో పెట్టి పంపినారు. అది మేజాపై నిలిపియుంచుటకు అనుకూలముగా చేయబడియున్నది క్యాలికో ఫ్రేము చాల సుందరముగను, సుతృప్తముగను, గట్టిగను చేయబడినది అత్యంతాకర్షణీయముగా నున్నదనుటలో సందేహములేదు ముఖ్యకార్ఖానాయొక్క ధర్మబుద్ధిచే సర్వజనాదరణీయముగానున్నది పటము యొక్క ఫ్రేమువిలువ తెలుపలేదు. వివరములను పైకార్ఖానావిచారించిన తెలియును.

మొత్తముపయి మాకుపంపిన నమూనా గమనించిన చాల ప్రశంసనీయముగానున్నదని చెప్పవలసినదే

గమనింపవలసిన కొన్నిపట్టీలు

మనదేశములో ౭ లక్షల గ్రామము లున్నవి.

మనదేశములో గ్రామములలో జనులు నూటికెందరు చదువుకొన్నారు

బ్రిటనులో	,,	,,	౨౯	,,
అమెరికాలో	,,	,,	౪౯	,,
జర్మనీలో	,,	,,	౫౭౪	,,
ఫ్రాన్సులో	,,	,,	౫౯	,,

మనదేశ జనసంఖ్య ౩౫ కోట్లు

అందు చదువుకొన్నవారు ౨౮౪౭ లక్షల మాత్రమే.

ఇటలీలో ప్రతిగ్రామములో ఒక గ్రంథాలయమున్నది.

హైదరాబాదులో నగరమందు కొద్దిగ్రంథాలయములున్నవి

అమెరికాలో నూటికి ౪౧ మంది

,, ,, ౧౪ స్త్రీలు చదువుకున్నారు

హైదరాబాదులో ,, ౫ మంది ,,

బరోడాలో ౭౭౩ గ్రంథాలయములు కలవు

,, సంచార గ్రంథముల ద్వారా ప్రతిసంవత్సరము ౫ లక్షల ౫౦ వేల గ్రంథములు ఉపయోగింపబడును

హైదరాబాదులో నిలబడిన గ్రంథాలయములలో కేవలము తెలుగు గ్రంథాలయములు కలవు లేవు.

ఆంధ్రమహాసభ ఖమ్మంమెట్టు

మోటారు సౌకర్యము

తృతీయాంధ్రమహాసభ ఖమ్మంమెట్టు ప్రయాణీకులు మోటారుబస్సులపై వచ్చువారికి మార్గమున సౌకర్యార్థము ఏర్పాటుచేయనైనది మోటారుబస్సు హైదరాబాదు కేంద్రసంఘకార్యాలయము ౯౦౧ సుల్తానుబజారునుండి గురువారము సరిగా ౮ గంటలకు బయలుదేరి హైదరాబాదునగరము అంబరుపేట, చౌటుప్పల, సూర్యాపేట, కోదాడ చిట్యాల నార్కట్పల్లి, కట్టంగూరు, నకిరేకల్లు సూర్యాపేట మార్గముగా ఖమ్మంమెట్టు ౩ గంటలకు చేరును

ఆర్థికశాఖా ప్రకటన నెం. ౨

౩౦ దై ౧౩౪౪ ఫ.

మ. ఖు. వ. నిజాం ప్రభుత్వమువారి ౧౩౩౦ వ ఫసలీ నెం. ౨౫ సెక్యూరిటీల శాసనములో ౬ వ దఫాలో ౧ వ భాగముచే యీయబడిన అధికారము నుపయోగించి ఆర్థికశాఖలో ప్రభుత్వమువారు—౧౩౩౩ వ ఫసలీ ...బహమనుకెండ తేది నాటి నెంబరువ ప్రకటనలోఅభువన—, నాజిం, కోర్టు ఆఫ్ వార్డ్సు" అను వానిని చేర్చవలెనని ఆజ్ఞనిచ్చుటను అనుగ్రహించినారు.

ప్రభుత్వప్రకటన శాఖనుండి

తృతీయాంధ్ర మహిళా మహాసభ

చిత్తు తీర్మానములు


౧. కన్యావిక్రయ వరశుల్కము లనేకకుటుంబములకు మిక్కిలి హానిగలిగించుచున్నవి గాన ప్రజల శ్రేయోభివృద్ధి వినర్థదాయకములును. హేయములును నగు యీ దురాచారములన్ను మొదలంట నిర్మూలించుటకు శ్రమముగా ప్రచారము జేయవలయునని యీ సభవారు కోరుచున్నారు,

౨. అతిబాల్యవివాహములు బాలబాలికల పురోభివృద్ధికి వేరుపురుగులై వారిఆరోగ్యమునకు, విద్యాభివృద్ధికి శరీరదార్ఢ్యమునకు భంగకరములగుచు అకాలమరణములకు బలహీనసంతానమునకు కారకము లగుచున్నవి గాన నియతిబాల్యవివాహ నిషేధమును శీఘ్రముగా ప్రజలలో ప్రచారమును, ప్రభుత్వముద్వారా శాసనము గావలయునని యీ మహాసభవారు తీర్మానించుచున్నారు.

౩ దేశాభివృద్ధికి మూలసాధనములైన దారమువడుకుట, ఉనుపులుగుట్టుట, చిత్రలేఖనము మొదలగు గృహపరిశ్రమలు ప్రతియింటలేకుండుట విచారకరముగనుక దేశదారిద్ర్యమును దొలగించుటకు గృహపరిశ్రమలను జోషించుచు దేశీయులు దేశీయవస్తువులనుమాత్రమె వాడుటకు బూనవలయునని యీమహాసభవారు ప్రార్థించుచున్నారు.

౪. ఈరాష్ట్రమున బాలబాలికా పాఠశాలలు జిల్లాలలో మిగుల తక్కువగానుండుటవలన విద్యవచ్చినవారిసంఖ్య చాలతక్కువగానున్నది. యీలోపమును నివారించుటకు అధమపక్షము వేయిగృహములుకల ప్రతియూరునందును, బాలురపాఠశాల యొకటియు, బాలికలపాఠశాల యొకటియునైన యుండితీరవలయునని యీసభవారభిప్రాయపడుచున్నారు.

౫. స్త్రీల ఉన్నతి విద్యాప్రచారమున కవకాశమును మాతృభాషయగు ఆంధ్రముద్వారా కలిగించుటకు భాగ్యనగరమందలి సుల్తాన్‌బజారులో నెలకొల్పబడి, కర్వేగారి పూనా విశ్వవిద్యాలయమునకు జతపరుపబడిన బాలికల ఉన్నత



(మిగత ౩వ పేజీలో)

శ్రీ

తృతీయాంధ్రమహాసభ

ఖమ్మముమెట్టు

చిత్తుతీర్మానములు

(౧)

విషాద ప్రకటనము

ద్వితీయాంధ్ర మహాసభతరువాత కీర్తికాయులైన ఈ క్రింది మహాశయుల అకాలమరణమునకు ఈమహాసభవారు తమ విచారమును ప్రకటించుచు వారికుటుంబములకు తమ పరామర్శను దెలుపుచున్నారు.—

౧. పండిత కేశవరావుగారు
౨. డాక్టరు మల్లన్నగారు
౩. బాలాజీరావుగారు
౪. బుచ్చిలింగయ్య శాస్త్రిగారు

(౨)

నిర్బంధ ప్రారంభవిద్య

జనసామాన్యమునందు విద్యావ్యాప్తి మిక్కిలి వేగముగా జరుగుటకు నిర్బంధ ప్రారంభవిద్య సత్వరముగా దేశమున ప్రవేశపెట్టుట అనివార్యమను దేశీయుల యభిప్రాయమును ఈమహాసభవారు మరల బలపరచుచు. యీపద్ధతి త్వరలో ప్రారంభించుటకు మహోదారులగు ప్రభుత్వమువారిని మహాసభవారు ప్రార్థించుచున్నారు.

(౩)

మాతృభాషద్వారా స్త్రీలకు ఉన్నతవిద్య

పరిస్థితులనుబట్టి స్త్రీలకు ఉన్నతవిద్య వారి మాతృభాషద్వారా తప్ప వేరువిధముగా సాధ్యముకాదని యనుభవమువలన తేలుచున్నది. కనుక ఆంధ్రబాలికలకు ఆంధ్రభాష మూలమున ఉన్నతవిద్య యొసగవలయునని ఈమహాసభవారు అభిప్రాయపడుచున్నారు.

ఇట్టియాదర్శము ననుసరించి హైదరాబాదునగరమున విద్యాదానముచేయుచున్న బాలికల యున్నతపాఠశాలకు త్యాగబుద్ధితో ధనసహాయ మొసగుటకు యీమహాసభవారు దేశీయులను కోరుచున్నారు

(౪)

ఖాల్సా ఇలాకాలోని ప్రజలకుగల విద్యాసౌకర్యము లను జాగీరులు, సంస్థానములు, మొదలగు వానిలోగూడ కలిగించుటకై ప్రభుత్వమువారు దృఢమగు పద్ధతిని త్వరలో నవలంబించవలయునని యీమహాసభవారు ప్రభుత్వమువారికి మనవిచేయుచున్నారు.

(౫)

గ్రంథాలయోద్యమము

బరోడా రాష్ట్రములోనున్నవిధమున యీరాజ్యములో గ్రంథాలయోద్యమమును ప్రవేశపెట్టి పోషింపవలయునవియు ఇప్పుడుపనిచేయుచున్న ప్రజల గ్రంథాలయములకు సాహిత్యద్రవ్యమునందియు. లోకల్ఫండు, మునిసిపాలిటీలద్రవ్యము నుండియు విరివిగా ధనసహాయమును చేయుటకు యీమహాసభవారు ప్రభుత్వమువారిని మరల కోరుచున్నారు.

(౬)

తెలంగానా రైతుల అవసరములు

(అ) రైతులఆర్థికకష్టములను దృష్టిలోనుంచి, మ. ఘ. వ ప్రభువుగారు గడచిన మూడుసంవత్సరముల కాలములో తమంతట తామే అపారక్షేమతోచేసిన మాల్గుజారితగ్గింపునకును, ఇతరసౌకర్యములకును తెలంగానా రైతులపక్షమున యీమహాసభవారు ప్రభువుగారికిని ప్రభుత్వమువారికిని మనఃపూర్వకకృతజ్ఞతను.... ఆర్థికపరిస్థితులనుబట్టి ఇట్టికనికారదృష్టిని ప్రసరింపజేయుదురని పూర్ణవిశ్వాసమును ప్రకటించుచున్నారు.

(ఆ) తెలంగానా రైతులకుగల ప్రాథమికకష్టములను తొలగించుటకుగాను యీక్రిందిమార్పాటు.. చేయుటకై ప్రభుత్వమువారిని యీమహాసభవారు వినయపూర్వకముగా విజ్ఞాపనము చేసికొనుచున్నారు.

(౧) చేదుబావులీభూముల పైన తరీధారాతొలగించుట.
(౨) శాలీబావుల విషయములో భూమిపట్టా రైతుల పేరనే యుండవలెను.
(౩) పార్కం క్రిందిభూముల జమాబంది పద్ధతిలో మార్పుచేయవలెను
(౪) ఇంకను ఇతరసంస్కరణములు జరుగవలయును

(౭)

వర్తకుల కర్తవ్యము

(అ) మ. ఘ. వ. ప్రభుత్వమువారు వర్తకుల యనుకూలమునకై చేసినయాజ్ఞలను బాగుగా గ్రహించి. వానివలని లాభములను పొందుచు వర్తకాభివృద్ధి నిరభ్యంతరముగాను నిర్భయముగాను చేసికొనుటకు యీమహాసభవారు గ్రామముల లోని వర్తకులను ప్రోత్సహించుచున్నారు.

(ఆ) ధర్మాదాయము క్రింద నిలువయైనట్టియు, అగుచుండునట్టియు ధనమును సత్రాల దానమున, ముఖ్యముగా దేశీయుల విద్యాభివృద్ధికై వ్యయపరుపవలయునని యీ మహాసభవారు రాష్ట్రములోని వర్తకసోదరులను ప్రార్థించుచున్నారు.

(౮)

బలోతాదారులు

బలోతాదారుల బాధ్యతను గురించి మ. ఘ. వ. ప్రభుత్వమువారి ఆజ్ఞలు స్పష్టముగానున్నప్పటికిని, వానిఅమలు సరిగా జరుగుటలేనందున బలోతాదారులకు కష్టములు కలుగుచున్నవికనుక యీవిషయమున దయామయులగు ప్రభుత్వమువారిదృష్టిని వినయపూర్వకముగా నాకర్షించుచు సర్క్యులరులలో నిటీవల జారీచేయబడిన హుకుములప్రకారము దివానులో కూడ క్రిందఅధికారులను హెచ్చరించ వేడుచున్నారు.

(౯)

మొహతరఫా పన్ను

జాగీరుగ్రామములలో కొన్నిచోట్ల ఇప్పటికి మొహతరఫాపన్ను పద్మశాలీ మొదలగు వృత్తిపనులుగల వారిపై వేయుచున్నారు. ఈమహాసభవారు తమవిచారమును ... మ. ఘ. వ. ప్రభుత్వమువారి యుదారపద్ధతినననుసరించి జాగీరుదారులనను ఆపివేసి ఆర్థికదుస్థితిచే బాధపడుచున్న పనివారియందు ననుగ్రహముచూపుటకై యీమహాసభవారు జాగీర్దారులను ప్రార్థించుచున్నారు.

(౧౦)

పురపాలకసంఘములు, లోకల్ఫండు

మ. ఘ. వ. ప్రభుత్వమువారు.

౧. రాజధానీనగరమున ప్రజలచేఎన్నుకోబడిన సభ్యులుగల పురపాలకసంఘము నేర్పరచవలెను
౨. తాలూకా, జిల్లాలోకల్ఫండు కమిటీలలో సభ్యులసంఖ్యను రెండింతలుచేసి యందున ఈమహాసభవారు ప్రభుత్వమువారికి కృతజ్ఞతార్పించుచు. జిల్లాలలోనిపురపాలకసంఘములలోను కమిటీలలోను ఎన్నికలపద్ధతిని ప్రవేశపెట్టుటకు ... చున్నారు.

(౧౧)

గ్రామపునర్నిర్మాణము

పునర్నిర్మాణముకొరకై ప్రభుత్వము వారుపటంచె ... దేశ ... ను గ్రామప్రజలపక్షమున కృ ... జించుచు ... పారిశుద్ధ్యము, వైద్యసహాయము, ... వారివిద్య మొదలగు సర్వవిషయములను బాగుప ... మపంచాయితీలను స్థాపించుటకు ప్రభుత్వము వా ... హాసభవారు వేడుకొనుచున్నారు.

(౧౨)

మున్సిఫీన్యాయస్థానము, రిజిస్ట్రేరు కార్యాలయము

... టూళ్ళ ప్రజలకు ఏక ... సంబంధించినవగుటచేత న్యాయస్థానము ... రిజిస్ట్రారుల కార్యాలయ ... బ్రిటిషుఇండియాలో నున్నంతప్రమాణము వరకు తె ... వ్యవహారము జరుపుట జనులకు అనుకూలము గా ... యీమహాసభవారు సూచించుచున్నారు.

(౧౩)

దేవాలయములలో హింస

... మలగుదేవాలయములందు ప్రాణిహింసాపూర్వ ... రాధనజరుపుటను యీమహాసభవారు గర్హించుచు ... పూజావిధానమునుమాత్రమే ఆచరణలోనుంచవలె ... లను వేడుచున్నారు.

(౧౪)

దేవాలయముల పాలనావిధానము

... ములోని పెద్ద దేవాలయములపాలనముకై ప్రజ ... చేర్పరచుచున్న ప్రభుత్వపద్ధతిని యీమహాసభవారు ... చు, యీపద్ధతిని వ్యాపింపజేయ ప్రారంభించు ...

(౧౫)

గృహపరిశ్రమలు

... పరిశ్రమల పునరుద్ధరించుటకై ప్రభుత్వమువారు ... కృషినియామమహాసభవారు శ్లాఘించుచు నగరమున ... యందు స్థాపింపబడిన గృహపరిశ్రమాలయము నకను ... స్త్రీలకొరకును నెలకొల్పబడవలయును. యీ ... యీపరిశ్రమల నిజిల్లాలమార్గమున గ్రా ... వ్యాపింపజేయుట అవసరమనియు ... చు, మన రాష్ట్రమున ... బడినవస్తువులనే ... నను ఇచ్చికొని మహాఘనతవహించిన ప్రభువుగా ... సరించుచు ... పరిశ్రమలను ప్రోత్సహా ... దేశీయులను యీ మహాసభ ... ప్రార్థించు ...

(౧౬)

మద్యపాననిరసనము

... గా జిల్లాల ... సంఘముల ... మద్యపానమును ... మహాసభవారు గర్హించుచు ... నను నిర్మూలము చేయుటకు దేశీయులను, ముఖ్య ... ధికవర్గము ... వేడుకొనుచున్నారు.

(౧౭)

హితసంస్థలలెక్కల ప్రకటించుట

... హితసంస్థల సర్వహింద ... సంఘములు ... యవ్యయముల లెక్కలను ప్రకటించుట ... ప్ర ... జాహితజీవనమును బలపరచు ... ఆవశ్యకమని ... రు ప్రజాసంస్థల కార్యనిర్వాహకులను ...

(౧౮)

ఆంధ్రనిధి

... రాష్ట్ర ప్రదేశ ... ప్రబోధము కలిగించుటకును, ... లప్రోత్సాహించుటకును స్థాపింపబడిన ... దే ... తో ధనసహాయము ... వలయునని ... సభవారు వేడుకొనుచున్నారు.

(౧౯)

ఆయుర్వేద వైద్యము

... మహాసభవారు ... ఆయుర్వేద వైద్య ... యుర్వేద ... మాన్యమగు వైద్యశాలలను పాఠశాలలు, రవా ... చు ... tient Ward స్థాపించినందుకు యీ ... మహాసభవారు ... ప్రభుత్వమువారికి ... చున్నారు ... ద్యను...

(౨౦)

వివా ... రణము

... సరించి హిందువులలోని వివా ... సంప్రదాయములు అవసరమని సూచించుచు. యీ ... హిందూసోదరులను సోదరీమణులను ... సభవారు కోరుచున్నారు:

౧. బాల్యవివాహములవలన బాలబాలికల విద్యాశారీరకాభివృద్ధికి భంగము కలుగుచున్నదిగనుక వివాహవయస్సును హెచ్చించవలయును.
౨. విధవాపునర్వివాహము లనుమానవలయును.
౩. కన్యాశుల్క వరశుల్కములను నిర్మూలించవలయును.
౪. వివాహవ్యయములను తగ్గించవలయును.

(౨౧)

నిమ్న జాత్యుద్ధరణము

రాష్ట్రములలోని నిమ్న జాతుల విద్యాభివృద్ధికై మ.ఘ.వ. ప్రభుత్వమువారు గొప్పవ్యయముతో అవలంబించినవిధానమునకు యీమహాసభవారు కృతజ్ఞతాభినందనము లర్పించుచు ఆ జాతులవారివిద్య పరిశుభ్రత సౌజన్యాదులను పెంపొందించుటకు, వారికష్టములను తొలగించుటలో సర్వవిధముల తోడ్పడవలయునని దేశీయులను యీమహాసభవారు ప్రార్థించుచున్నారు.

(౨౨)

ఆంధ్రమహాసభానియమావళి

గతమహాసభయొక్క ౩౦, తీర్మానము ప్రకారము సిద్ధపరుపబడిన నియమావళిని యీమహాసభవారు అంగీకరించుచున్నారు.

(౨౩)

స్థాయిసంఘము

ఈమహాసభయొక్క తీర్మానములను, ఉద్దేశములను అమలులో పెట్టుటకును, అవసరములగు కార్యములను నియమములననుసరించి నెరవేర్చుటకును యీక్రిందివారిని స్థాయిసంఘ సభ్యాసదులుగా నెన్నుకొనుచున్నారు.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్,

హైదరాబాదు - దక్కన్.

అన్ని తరగతుల స్త్రీల సౌకర్యార్థము మేము తగిన అర్హతగల అధికారిణియొక్క నిగరాని క్రింద ఈమధ్య మంచివర్దా యేర్పాటులతో స్త్రీశాఖ నొకదానిని ప్రారంభించినాము. తమ సొంత బ్యాంకింగు వ్యవహారమును స్వయముగా జరుపుకొనదలచియు, తగిన సౌకర్యములు లేనందువల్ల అట్లు జరుపుకొనజాలని హైదరాబాదు స్త్రీలు యిప్పుడు ఈశాఖద్వారా తమ ధన వ్యవహారములను త్వరగాను, సుఖముగాను జరుపుకొనవచ్చును. మేము చేసిన ఈ క్రొత్త యేర్పాటు హైద్రాబాదులో ఇంతవరకెన్నడుగాని చేయబడనట్టిది. అన్ని తెగల స్త్రీలు వారికి మేము చేయదలచిన సహాయమునకు మమ్ములను అభిమానించి ఈ విషయములో మా సేవవలన లాభము పొందెదరు గాక.

పాలిసీలు హాలీనాణెములో నివ్వబడును

స్టార్ పాలిసీలు రద్దుకానేరవు. పట్టాలు హాలీలో జారీచేయబడును. అపాయకాల విస్తరణ, ఆకస్మిక ప్రమాద మరణము వలన రెండింతలలాభము, శాశ్వత అశక్తతలాభములు, సరళమైన నకెండరువిలువలు, గ్యారంటీ చేయబడిన బోనసులు యింకను యెన్నియో లాభములు గలవు. వివరములకు వ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. జి. అస్యూరెన్సు

కంపెనీలిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి—హనుమకొండ (దక్కను)

సి. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజర్
c/o గోలకొండ పత్రిక

—చదువుకొన్న ఏజంట్లు కావలెను.—

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణము.

స్థాపితము 1923

బ్రాంచీలు: కాకినాడ, హైదరాబాదు, బెజవాడ, ఏలూరు

సబ్ ఆఫీసులు: సామర్లకోట, రాజమహేంద్రవరము,

క్రొత్త షేర్లు జారీచేయుట

అధికారము పొందిన మూలధనము	రు ౧౦,౦౦,౦౦౦
(ఇవి వాటా 1 కి రు 100 చొ॥ 10,000 వాటాలుగ విభజించబడినవి)	
జారిచేయబడిన మూలధనము	రు ౧,౫౧,౦౦౦
చందాచేయబడిన మూలధనము	రు ౧,౩౫,౪౦౦
వసూలుచేయబడిన మూలధనము	రు ౧౧౭,౩౫౦
ప్రస్తుతము జారీచేసిన మూలధనము	రు 2,౪౭,౦౦౦

రు ౧౦౦లు విలువగల వాటా ౧ కి ప్రస్తుతము వసూలుచేయదలచిన మొత్తము రు ౫౦ మాత్రమే.

అప్లికేషనుతో యివ్వవలసిన మొత్తము	రు౧౦
అల్లాటుమెంటు చేసిన మూడు నెలలలోగా యివ్వవలసిన మొత్తము	రు౨౦
తరువాత ఆరునెలలలోగా యివ్వవలసినది	రు౨౦

ఈ బ్యాంకు పదిసంవత్సరములు జయప్రదముగా పనిచేసిన మీదట రాబోవు రిజర్వుబ్యాంకు షెడ్యూలులో నెంబరుగా చేయుటకును, ఆంధ్రదేశమందంతటను యింకను ముఖ్యపట్టణములలోను బ్రాంచీలను స్థాపించి వ్యాపారస్థులకు సౌకర్యములు కల్పించుటకును మూలధనము హెచ్చుచేయుట అవసరమైనది. ఇట్టి అవకాశమును ఆంధ్రులు ముఖ్యముగా ఉపయోగించుకొ[illegible]లను విరివిగా కొనగోరుచున్నాము.

ఈ బ్యాంకు యింతవరకు గత 10 సం॥ రల పైని సగటున నూటికి నెలకు ముప్పావల వంతున లాభమును పంచిపెట్టినది. షేర్లు బరాబరిని యివ్వబడును.

వివరములు, ప్రాస్పెక్టస్సు, అప్లికేషను ఫారములు కావలసినవారు హెడ్డాఫీసునుగాని బ్రాంచీలనుగాని, వ్రాసిన పంపియగలరు.

అపాయసూచ[illegible]

అన్నముమీద అహితవు, అజీర్తి, [illegible]కు, మలబద్ధకము, వీర్యనష్టము [illegible] లక్షణములు ప్రాణోపద్రవకరముగు[illegible]వు నీమీద వచ్చి పడుచున్నవని [illegible]

అపాయసూచనలు

సయివ్యాధులలో దేనిచేనైన [illegible] దురదృష్టము నీకు తటస్థించినచో [illegible]ద్ధిగాంచిన మా

ఆతంకనిగ్రహమాత్ర

సేవించి నిన్నును, నీకుటుంబమును [illegible]శమును కాపాడుకొనుము.

32 మాత్రలుగల డబ్బా ౧కి వెల

ఆతంకనిగ్రహఫా[illegible]

[illegible], బ్రాడ్వే, మద్రా[illegible]

శ్రీలక్ష్మీ పండ్లపొ[illegible]

యీపండ్లపొడి పండ్లనుపరిశుభ్రము చే[illegible] అన్నివ్యాధులు పోగొట్టును నొప్పులు, వాపులు, [illegible] నగ్గిరాలను చాలాఖంచిది అన్నిచోట్లనుదొరు[illegible] [illegible] రండుతరహాలువున్నవి పొట్లం ౧కి [illegible] సారవాడినమోకేతెల్పను కే యల్. నాగా[illegible] సోలయేజంట్లు, అందు కమీషన్ యేజంట్లు. [illegible] హైదరాబాదు.

గోలకొండపత్రిక కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథ[illegible]

హిందువుల పండుగలు
ఉచ్ఛల విషాదనాటకము
కృష్ణార్జున సంవాదము
సంఘోద్ధరణ
కర్నూలురాజ వంశావళి
కృష్ణాలహరి
సుధాలహరి
జడికంటిరామ శతకము
బమ్మెరపోతనామాత్యవిజయము (వా[illegible]
[illegible]ఘునాథ
చాపుమీనారు
పంచముల చరిత్ర
హాలీకల్దారు జంత్రి
కొన్ని కుబూలియ్యతులు 100 కి
ప్రాంసరీనోట్లు

వలెను
గోలకొండపత్రి[illegible] [illegible]యము బ్రూ[illegible]
హైదరాబా[illegible]

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీ వ్యవహారమునందు లాభము పొందుడు.

నైజాం రాష్ట్రమునందంతటను విస్తరించియున్న ఏకైక పత్రిక గోలకొండపత్రిక ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K Balakrishna Reddy